Registered No. HSE/49. [Price : Rs.2-00 Paise

RIGHT TO INFORMATION

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY
## PUBLISHED BY AUTHORITY

No. 22] AMARAVATI, MONDAY, NOVEMBER 13, 2017.

## ANDHRA PRADESH BILLS
## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 13th November, 2017.

### L. A. BILL No. 22 of 2017

**A BILL FURTHER TO AMEND THE ANDHRA PRADESH AGRICULTURAL LAND (CONVERSION FOR NON- AGRICULTURAL PURPOSES) ACT, 2006.**

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Sixty-eighth year of the Republic of India, as follows:-

**1.** (1) This Act may be called the Andhra Pradesh Agricultural Land (Conversion for Non-Agricultural Purposes) (Amendment) Act,2017. Short title and commencement.

(2) It shall come into force on such date as the State Government may, by notification, appoint.

**2.** In the Andhra Pradesh Agricultural Land (Conversion for Non-Agricultural Purposes) Act, 2006 (herein after referred to as the Principal Act), in section 3,- Amendment of section 3, A.P.Act No. 3 of 2006.

(1) in sub-section (1), for the words, "permission of the Competent authority", the words "payment of Conversion Tax to Government", shall be substituted.

(2) for sub-section (2), the following shall be substituted, namely,-

"(2) An intimation of payment of Conversion Tax along with a copy of the Challan/Receipt shall be sent to the Competent authority. Such intimation shall be sufficient proof for payment of Conversion Tax and no separate order shall be required to be passed by Competent authority in the matter except where proceedings are initiated for deficit payment of Conversion Tax.".

(3) In sub-section (3), for the expression "sub-section (2)", the expression "sub-sections (1) and (2)", shall be substituted.

(4) sub- section (6) along with the proviso, shall be omitted.

Amendment of section 4.

**3.** In section 4 of the Principal Act,-

(1) in sub-section (1), for the expression "9%", the expression "3%" shall be substituted.

(2) in the proviso to sub-section (1), the words "Greater Hyderabad Municipal Corporation," shall be omitted and for the expression "5%", the expression "2%" shall be substituted.

Amendment of section 5.

**4.** In section 5 of the Principal Act, for the words, "order, in respect of the lands situated within his territorial jurisdiction, conversion of land use from agricultural purpose to non- agricultural purpose" the words "issue notice under sub-section (3) of section 3 and impose fine under sub-section (2) of section 6.", shall be substituted.

Amendment of section 6.

**5.** In sub-section (1) of section 6 of the Principal Act, for the words, "obtaining permission", the words, "Payment of Conversion Tax", shall be substituted.

Amendment of section 7

**6.** In section 7 of the Principal Act, after item (f), the following item, shall be added, namely,-

"(g) Lands allotted to the Andhra Pradesh Industrial Infrastructure Corporation (APIIC).".

## STATEMENT OF OBJECTS AND REASONS

The Andhra Pradesh Legislature have enacted the Andhra Pradesh Agricultural Land (Conversion for Non Agricultural purposes) Act, 2006 so as to provide for levying one time conversion fee instead of levying annual Non-Agricultural Assessment Tax.

Sub-section (1) of section 3 of the said Act provides that "No Agricultural Land in the State shall be put to non-agricultural purposes, without the prior permission of the Competent authority, sub-section (2) of section 3 provides that "an application for such conversion of the agricultural land for non-agricultural purposes shall be made before the competent authority in the form prescribed along with Conversion Tax as specified under Section 4", and sub-section (1) of Section 4 provides that "with effect on and from the date of commencement of this Act, every owner or occupier of agriculture land shall have to pay a Conversion Tax for non- agricultural purposes, at the rate of 9% of the basic value of the land in the areas as may be notified by the Government from time to time and proviso to this sub-section provides that the owner or occupier of agriculture land in the areas covered under Greater Hyderabad Municipal Corporation, Greater Visakhpatnam Municipal Corporation and Vijayawada Municipal Corporation shall have to pay a conversion tax for non-agricultural purpose at the rate of 5% of the basic value of the land.".

Further, section 5 of the said Act provides that the Revenue Divisional Officer or any officer to be notified by the Government in this behalf shall be competent to order, in respect of the land situated within his territorial jurisdiction, conversion of land use from agricultural purpose to non-agricultural purposes".

Government have received information from various sources that the procedure for obtaining permission was cumbersome and needed to be simplified so as to facilitate the entrepreneurs and industrialists to convert the land with ease for taking up various projects. The matter was discussed in the Meeting of Council of Ministers held on 24.06.2016 and it was decided that certain amendments may be made to the said Act so that no one need to go to the office of Revenue Divisional Officer for permission. Instead, the concerned person may make the payment of Conversion Tax and the challan may be treated as the permission. Accordingly, certain amendments were placed before the Council of Ministers in the meeting held on 18.10.2016 and were approved. Subsequently, requests have been received from public representatives and entrepreneurs that the rate of tax was very high which was discouraging the industrialists from setting up new industries or from taking up housing projects. The matter was discussed in the meeting of Council of Ministers on 15.10.2016, it was decided that the subject whether the Conversion Tax should be repealed or reduced may be referred to the Group of Ministers constituted vide G.O.Rt.No. 1703, GA (Cabinet) Dept, Dated: 11.08.2016. The Group of Ministers, after deliberation on all issue, has made the following recommendations, -

(a) The Conversion Tax may be reduced from 9% to 3% in the areas other than Greater Visakhapatnam and Vijayawada Municipal Corporation areas and from 5% to 2% in Greater Visakhapatnam and Vijayawada Municipal Corporation areas.

(b) The land allotted to the Andhra Pradesh Industrial Infrastructure Corporation may be exempted from the purview of the Conversion Tax subject to condition that they will convert the land and before further allotment to the entrepreneurs.

(c) The amount collected under Conversion Tax may be utilized as user charges by the Collecting Department i.e., Revenue Department, by creating a separate Sub Head of Account for various urgent needs of Department.

After examining the recommendations and suggestions of the Group of Ministers, Government have decided to accept the same and make a suitable amendment to the Andhra Pradesh Agricultural Land (Conversion for Non-Agricultural purposes) Act, 2006.

This Bill seeks to give effect to the above decisions.

**K.E.KRISHNA MURTHY**
DEPUTY CHIEF MINISTER
REVENUE, STAMPS & REGISTRATION.

## FINANCIAL MEMORANDUM

The Bill seeks to amend sections 3,4,5,6,& 7 of Andhra Pradesh Agricultural Land (Conversion for Non-Agriculture Purposes) Act, 2006 to reduce the conversion Tax from 9% to 3% in the areas other than Greater Visakhapatnam and Vijayawada Municipal Corporation and from 5% to 2% in Greater Visakhapatnam and Vijayawada areas. As per the proposed amendment an intimation of payment of Conversion Tax along with a copy of the Challan / receipt shall be sent to competent authority and such intimation shall be sufficient and no separate order from Competent Authority is required. The proposed amendment is aimed at simplifying existing cumbersome procedure and to facilitate entrepreneurs to start industries / housing projects. This may promote industrial friendly environment in the State.

**K.E.KRISHNA MURTHY**
DEPUTY CHIEF MINISTER
REVENUE, STAMPS & REGISTRATION.

## MEMORANDUM REGARDING DELEGATED LEGISLATION

Clause 1 (2) of the Bill authorize the Government to issue notification bringing the Act into force and the above of the Bill regarding delegated legislation is thus of normal type and intended to cover matters of procedure.

**K.E.KRISHNA MURTHY**
DEPUTY CHIEF MINISTER
REVENUE, STAMPS & REGISTRATION.

**MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.**

The Andhra Pradesh Agricultural Land (Conversion for Non- Agricultural Purposes) (Amendment) Bill, 2017, after it is passed by the Legislature of the State may be submitted to the Governor for his assent under article 200 of the Constitution of India.

**K.E.KRISHNA MURTHY**
DEPUTY CHIEF MINISTER
REVENUE, STAMPS & REGISTRATION.

**M. VIJAYA RAJU,**
Secretary to State Legislature (I/c).

# ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో
2017, నవంబరు 13వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2017 లోని 22వ శాసనసభ బిల్లు

**ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ భూమి (వ్యవసాయేతర ప్రయోజనాల కొరకు మార్పు) చట్టము, 2006ను ఇంకనూ సవరించుటకైన బిల్లు.**

భారత ప్రజారాజ్యపు అరవై ఏనిమిదవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలి ఈ క్రింది విధముగా శాసనము చేసినది:-

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ భూమి (వ్యవసాయేతర ప్రయోజనాల కొరకు మార్పు) (సవరణ) చట్టము, 2017 అని పేర్కొనవచ్చును. **సంగ్రహనామము మరియు ప్రారంభము.**

(2) ఇది, రాష్ట్ర ప్రభుత్వము, అధిసూచన ద్వారా నియతము చేయునట్టి తేదీన అమలులోనికి వచ్చును.

2. (ఇందు ఇటుపిమ్మట ప్రధాన చట్టమని పేర్కొనబడు) ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ భూమి (వ్యవసాయేతర ప్రయోజనాల కొరకు మార్పు) చట్టము, 2006 యొక్క 3వ పరిచ్ఛేదములో,- 3వ పరిచ్ఛేదము నకు సవరణ. 2006లోని 3వ ఆంధ్రప్రదేశ్ చట్టము.

(1) ఉప-పరిచ్ఛేదము (1)లో, "సమర్థ ప్రాధికారి యొక్క అనుమతి" అను పదములకు బదులుగా "ప్రభుత్వమునకు మార్పిడి పన్ను చెల్లింపు" అను పదములను ఉంచవలెను.

(2) ఉప-పరిచ్ఛేదము (2)కు బదులుగా ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా,-

"(2) చలానా/రసీదు ప్రతితోపాటు మార్పిడి పన్ను చెల్లింపు సమాచారమును సమర్థ ప్రాధికారికి తెలియజేయవలెను. అది, మార్పిడి పన్ను తగిన రీతిలో చెల్లించబడినట్లు భావించుటకు రుజువుగా ఉండును. మార్పిడి పన్ను చెల్లింపులోని లోటుకు చర్యలు ప్రారంభించబడిననే తప్ప, ఈ విషయంలో సమర్థ ప్రాధికారిచే ఏవిధమైన ప్రత్యేక ఉత్తర్వు చేయబడవలసిన అవసరము లేదు.".

(3) ఉప-పరిచ్ఛేదము (3)లో, "ఉప-పరిచ్ఛేదము (2)" అను పదబంధమునకు బదులుగా "ఉప-పరిచ్ఛేదములు (1) మరియు (2)" అను పదబంధములను ఉంచవలెను.

(4) వినాయింపుతోపాటు ఉప-పరిచ్ఛేదము (6)ను వదలివేయవలెను.

4వ పరిచ్ఛేదమునకు సవరణ.

3. ప్రధాన చట్టములోని 4వ పరిచ్ఛేదములో,-

(1) ఉపపరిచ్ఛేదము (1)లో "9%" అను పదబంధమునకు బదులుగా "3%" అను పదబంధమును ఉంచవలెను.

(2) ఉపపరిచ్ఛేదము (1)కు గల వినాయింపులో "హైదరాబాదు మహానగర పురపాలక కార్పొరేషను" అను పదములను వదిలివేయవలెను మరియు "5%" అను పదబంధమునకు బదులుగా "2%" అను పదబంధమును ఉంచవలెను.

5వ పరిచ్ఛేదమునకు సవరణ.

4. ప్రధాన చట్టము యొక్క 5వ పరిచ్ఛేదములో, "తన ప్రాదేశిక అధికారితా పరిధిలో ఉన్నట్టి భూములకు సంబంధించి, వ్యవసాయ ప్రయోజనముల కొరకైన భూమిని వ్యవసాయేతర ప్రయోజనముల కొరకు మార్చు ఉత్తర్వు" అను పదములకు బదులుగా "3వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (3) క్రింద నోటీసు జారీచేయవలెను మరియు 6వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (2) క్రింద జరిమానాను విధించవలెను," అను పదములను ఉంచవలెను.

6వ పరిచ్ఛేదమునకు సవరణ.

5. ప్రధాన చట్టపు 6వ పరిచ్ఛేదములోని ఉప-పరిచ్ఛేదము (1)లో, "అనుమతి తీసుకొను" అను పదములకు బదులుగా "మార్పిడి పన్ను చెల్లింపు" అను పదములను ఉంచవలెను.

7వ పరిచ్ఛేదమునకు సవరణ.

6. ప్రధాన చట్టములోని 7వ పరిచ్ఛేదములో, అంశము (ఎఫ్) తరువాత, ఈ క్రింది దానిని చేర్చవలెను, అదేదనగా,-

"(జి) ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌలిక సదుపాయాల కార్పొరేషను (ఎపిఐఐసీ)కు కేటాయించబడిన భూములు.".

## ఉద్దేశాలు, కారణాలు

వ్యవసాయేతర నిర్ధారిత పన్నును వార్షికంగా విధించడానికి బదులు ఒకేసారి మార్పిడి ఫీజును విధించడానికి వీలుగా, ఆంధ్రప్రదేశ్ శాసనమండలి, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ భూమి (వ్యవసాయేతర ప్రయోజనాల కొరకు మార్పు) చట్టము, 2006ను చేసింది.

సదరు చట్టము యొక్క 3వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1), "రాష్ట్రంలోని వ్యవసాయ భూమి ఏదియు సమర్థ ప్రాధికారి పూర్వానుమతి లేకుండా వ్యవసాయేతర ప్రయోజనము కొరకు ఉపయోగించరాదని నిబంధిస్తోంది. 3వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (2) "వ్యవసాయ భూమిని, వ్యవసాయేతర ప్రయోజనములకు మార్పుచేయుటకైన దరఖాస్తును 4వ పరిచ్ఛేదము క్రింద నిర్దిష్టపరచిన మార్పిడి ఫీజుతో సహా విహితపరచబడిన ప్రరూపములో సమర్థ ప్రాధికారికి సమర్పించవలెనని" నిబంధిస్తోంది, మరియు 4వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) "ఈ చట్టము ప్రారంభమయిన తేదీన మరియు అప్పటి నుండి వ్యవసాయ భూమి యొక్క ప్రతి యజమాని లేక ఆక్రమణదారు వ్యవసాయేతర ప్రయోజనముల కొరకు ఆయా సమయములందు ప్రభుత్వముచే అధిసూచించబడిన ప్రాంతములలో ఉన్న భూమి యొక్క మూల విలువలో 9 శాతము రేటు చొప్పున మార్పిడి పన్ను చెల్లించవలసి ఉంటుంది అని నిబంధిస్తోంది. మరియు ఈ ఉప-పరిచ్ఛేదపు వినాయింపు హైదరాబాదు మహానగర పురపాలక కార్పొరేషను, విశాఖపట్నం మహానగర పురపాలక కార్పొరేషను మరియు విజయవాడ పురపాలక కార్పొరేషనుల క్రింద వర్తింపు చేయబడిన ప్రాంతములలోని వ్యవసాయ భూమి యజమాని లేదా ఆక్రమణదారు, వ్యవసాయేతర ప్రయోజనముల కొరకు, భూమి యొక్క మూల విలువలో 5 శాతము రేటు చొప్పున మార్పిడి పన్నును చెల్లించవలసి ఉంటుందని నిబంధిస్తోంది.".

అంతేకాకుండా, సదరు చట్టపు 5వ పరిచ్ఛేదము రెవిన్యూ డివిజనల్ అధికారి లేక ప్రభుత్వము ఈ విషయములో అధిసూచించినట్టి ఎవరేని అధికారి, లేక ప్రాదేశిక అధికారితా పరిధిలో ఉన్నట్టి భూములకు సంబంధించి, వ్యవసాయ ప్రయోజనముల కొరకైన భూమిని వ్యవసాయేతర ప్రయోజనముల కొరకు మార్పు ఉత్తర్వుచేయుటకు సమర్థుడైయుండునని నిబంధిస్తోంది.

వివిధ ప్రాజెక్టులను చేపట్టడానికి గాను భూమిని సులువుగా మార్పుచేయడానికై ఎంటర్ ప్రెన్యూర్స్ మరియు పారిశ్రామిక వేత్తలకు సదుపాయాన్ని కలుగజేయడానికై అనుమతిని పొందే ప్రక్రియ ఇబ్బందికరంగా ఉందని మరియు దానిని సులువు చేయవలసిన అవసరం ఉందని వివిధ మార్గాల నుండి ప్రభుత్వానికి సమాచారం అందింది. 24-06-2016న జరిగిన మంత్రి మండలి సమావేశంలో ఈ విషయాన్ని చర్చించడం జరిగినది. సదరు చట్టానికి కొన్ని సవరణలను చేయవచ్చని నిర్ణయించడమయినది. అందువలన, అనుమతి కొరకై రెవిన్యూ డివిజనల్ అధికారి కార్యాలయానికి ఎవరూ వెళ్ళవలసిన అవసరం ఉండదు. దానికి బదులుగా,

సంబంధిత వ్యక్తి మార్పిడి పన్నును చెల్లించవచ్చును. మరియు దాని చలానాను అనుమతిగా భావించవచ్చును. ఆ ప్రకారంగా, కొన్ని సవరణలను 18-10-2016న జరిగిన మంత్రి మండలి సమావేశం ముందు ఉంచడమయినది. మరియు దానిని ఆమోదించడమయినది. దరిమిలా, పన్ను రేటు చాలా ఎక్కువగా ఉందనీ, కొత్తగా పరిశ్రమలను స్థాపించడం లేదా గృహనిర్మాణ ప్రాజెక్టులను చేపట్టడం నుండి పారిశ్రామికవేత్తలను అది నిరుత్సాహ పరుస్తున్నదనీ ప్రజా ప్రతినిధులు మరియు ఎంటర్ ప్రెన్యూర్ల నుండి అభ్యర్థనలు అందినవి. 15-10-2016న జరిగిన మంత్రిమండలి సమావేశంలో ఈ విషయాన్ని చర్చించడం జరిగినది. మార్పిడి పన్నును రద్దు చేయాలా లేదా తగ్గించాలా అన్న విషయాన్ని 11-8-2016 తేదీగల ప్రధాన పరిపాలన (క్యాబినేట్) శాఖ, జి.ఓ.ఆర్.టి.నెం 1703 ద్వారా ఏర్పాటు చేయబడిన మంత్రుల బృందానికి పంపించాలని నిర్ణయించడమయినది. అన్ని విషయాలపై సమాలోచన తరువాత మంత్రుల బృందం ఈ క్రింది సిఫారసులను చేసినది.

(ఎ) మహానగర విశాఖపట్నం మరియు విజయవాడ పురపాలక కార్పొరేషను ప్రాంతాలు కాకుండా ఇతర ప్రాంతాలలో మార్పిడి పన్నును 9 శాతం నుండి 3 శాతానికి, మహానగర విశాఖపట్నం మరియు విజయవాడ పురపాలక కార్పొరేషను ప్రాంతాలలో 5 శాతం నుండి 2 శాతానికి తగ్గించవచ్చును.

(బి) ఎంటర్ ప్రెన్యూర్‌లకు తదుపరి కేటాయింపుకు ముందుగా భూమిని మార్పు చేస్తారన్న షరతుకు లోబడి, ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌలిక సదుపాయాల కార్పొరేషనుకు కేటాయించబడిన భూమిని మార్పిడి పన్ను పరిధి నుండి మినహాయించవచ్చును.

(సి) శాఖ యొక్క వివిధ అత్యవసర అవసరాలకోసం ఒక ప్రత్యేక ఉప ప్రధాన పద్దును ఏర్పాటు చేయడం ద్వారా మార్పిడి పన్ను క్రింద వసూలు చేయబడిన మొత్తం వసూలుచేసే శాఖ అంటే రెవిన్యూ శాఖచే యూజర్ చార్జీలుగా వినియోగింపబడవచ్చును.

మంత్రుల బృందం చేసిన సిఫారసులను మరియు సూచనలను పరిశీలించిన మీదట, వాటినిఆమోదించడానికి, ప్రభుత్వము ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ భూమి (వ్యవసాయేతర ప్రయోజనాల కొరకు మార్పు) చట్టము, 2006 నకు తగిన సవరణను చేయాలని నిర్ణయించింది.

ఈ బిల్లుపై నిర్ణయాలను అమలు పరచుటకు ఉద్దేశించినది.

కె.ఇ.కృష్ణమూర్తి
ఉపముఖ్యమంత్రి
రెవెన్యూ, రిజిస్ట్రేషను మరియు స్టాంపుల శాఖ మంత్రి.

## ఆర్థిక వివరణ

గ్రేటర్ విశాఖపట్నం మరియు విజయవాడ పురపాలక కార్పొరేషనులలోని ప్రాంతాలు కాని ఇతరమైన వాటిలో 9% నుండి 3 % మరియు గ్రేటర్ విశాఖపట్నం మరియు విజయవాడ పురపాలక ప్రాంతాలలో 5% నుండి 2%నికి మార్పిడి పన్ను తగ్గించేందుకు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ భూమి (వ్యవసాయేతర ప్రయోజనాల కొరకు మార్పు) చట్టము, 2006 యొక్క పరిచ్ఛేదములు 3, 4, 5, 6 మరియు 7లను ఈ బిల్లు సవరించదలచుచున్నది. ప్రతిపాదిత సవరణ ప్రకారం చలాను/రశీదు నకలుతోపాటు మార్పిడి పన్ను చెల్లింపు సమాచారాన్ని సమర్థ ప్రాధికారికి పంపించవలసి ఉంటుంది. అట్టి సమాచారమే సరిపోతుంది. అంతేకాని సమర్థ ప్రాధికారి నుండి విడిగా ఎట్టి ఉత్తరువు అవసరం లేదు ప్రతిపాదిత సవరణ, ప్రస్తుతమున్న భారీ మూల్యంతో కూడిన ప్రక్రియను సరళ తరంగావించి, పరిశ్రమలు/గృహనిర్మాణ ప్రాజెక్టులను ప్రారంభించే ఔత్సాహికులకు సౌలభ్యం చేకూరుస్తుంది. ఇది రాష్ట్రంలోని పారిశ్రామిక విధానంలో స్నేహపూర్వక పర్యావరణాన్ని పెంపొందించగలదు.

**కె.ఇ.కృష్ణమూర్తి**

ఉపముఖ్యమంత్రి

రెవెన్యూ, రిజిస్ట్రేషను మరియు స్టాంపుల శాఖ మంత్రి.

## ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన వివరణ

బిల్లులోని ఖండము 1(2), చట్టమును అమలులోనికి తీసుకొని రావడానికి అధిసూచన జారీచేయుటకు ప్రభుత్వమునకు ప్రాధికారమిచ్చుచున్నది మరియు ప్రదత్త శాసన నిర్మాణానికి సంబంధించిన బిల్లులోని పై నిబంధన సాధారణమయినది మరియు ప్రక్రియాపరమైన విషయముల కొరకు ఉద్దేశింపబడినది.

**కె.ఇ.కృష్ణమూర్తి**
ఉపముఖ్యమంత్రి
రెవెన్యూ, రిజిస్ట్రేషను మరియు స్టాంపుల శాఖ మంత్రి.

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ భూమి (వ్యవసాయేతర ప్రయోజనాల కొరకు మార్పు) (సవరణ) బిల్లు, 2017ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట, భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదం క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

**కె.ఇ.కృష్ణమూర్తి**
ఉపముఖ్యమంత్రి
రెవెన్యూ, రిజిస్ట్రేషను మరియు స్టాంపుల శాఖ మంత్రి.

**ఎం. విజయ రాజు,**
రాష్ట్ర శాసన మండలి కార్యదర్శి (ఇన్‌ఛార్జి).

Printed by the Commissioner of Printing, at A. P. Legislative Assembly Printing Press, Amaravati